ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:16-7-2025 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈనెల 21 నుండి వచ్చే నెల 21 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయి.
2. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదం విషయంలో షాంగై సహకార సంస్థ రాజీలేని వైఖరిని అనుసరించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ పిలుపునిచ్చారు.
3. శ్రీలంకలోని 14 రాజకీయ పార్టీలకు చెందిన 24 మంది యువ రాజకీయ నాయకుల ప్రతినిధి బృందం ఈరోజు నుంచి రెండు వారాల పాటు మన దేశంలో పర్యటిస్తుంది.
4. ఈరోజు మనదేశంలో కృత్రిమ మేధస్సు AI గుర్తింపు దినోత్సవం జరుపుకుంటున్నారు.

----------------------------

**GOVT - ALL PARTY MEETING**

ఈ నెల 21 నుండి వచ్చే నెల 21 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాలకు ముందు ప్రభుత్వం వచ్చే ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని ప్రభుత్వం కోరుతుంది. ఈ సమావేశాల్లో అనేక ముఖ్యమైన చట్టాలను చర్చిం చి ఆమోదంచనున్నారు.

**NSD**

**----------------------**

**JAISHANKAR**

ఉగ్రవాదం, తీవ్రవాదం , వేర్పాటువాదం విషయంలో షాంగై సహకార సంస్థ రాజీలేని వైఖరిని అనుసరించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ పిలుపునిచ్చారు. చైనాలోని తియాన్ నగరంలో షాం గై విదేశాంగ మంత్రుల సమితి సమావేశానికి నిన్న ఆయన హాజరయ్యారు. పెహల్గాం ఉగ్రవాద దాడి గురించి ప్రస్తావిస్తూ మంత్రి... జమ్మూ కాశ్మీర్ పర్యాటక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు, మత సామరస్యాన్ని చెడగొట్టి విద్వేషాలు రేకెత్తించేందుకు ఈ దాడి జరిపారని చెప్పారు. యునైటెడ్ నేషన్స్ భద్రత మండలి ఈ సంఘటనను ఖండించిందని కూడా జైశంకర్ గుర్తు చేశారు.

**NSD**

---------------------

**MISRI – SRILANKA**

శ్రీలంకలోని 14 రాజకీయ పార్టీలకు చెందిన 24 మంది యువ రాజకీయ నాయకుల ప్రతినిధి బృందం ఈరోజు న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీని కలు సుకుంది. ఈ సమావేశంలో విదేశాంగ కార్యదర్శి భారత్ - శ్రీలంక మధ్య భాగస్వామ్యాన్ని మరింత ధృడంగా మార్చుకునేందుకు ఇరు దేశాలకు గల విలువైన పాత్రను స్పష్టం చేశారు. ఈ యువ రాజకీయ నాయకుల ప్రతినిధి బృందం భారత్ లో రెండు వారాల పాటు ఈ పర్యటన జరుపుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సోషల్ మీడియా పోస్ట్లో తెలిపారు.

**NSD**

---------------------

**CDS - OPERATION SINDOOR**

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ పంపిన ఆయుధరహిత డ్రోన్లు, భారత సాయుధ దళాలు నిర్వీర్యం చేశాయని రక్షణ సిబ్బంది ప్రధానాధికారి CDS జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో మానవరహిత వైమానిక వాహనం కౌంటర్- UAS స్వదేశీకరణపై జరిగిన

కార్యశాలలో జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, పాకిస్తాన్ డ్రోన్‌లు ఏవీ కూడా భారత సైనిక లేదా పౌర మౌలిక సదుపాయాలకు ఎటువంటి నష్టం కలిగించలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో స్వదేశీ తయారీ మానవరహిత వైమానిక వ్యవస్థలను కీలకం గా మోహరించినట్లు ఆయన అన్నారు.

**Byte - General Anil Chauhan**

**NSD**

---------------------

## AI APPRECIATION DAY

ఈరోజు మనదేశంలో కృత్రిమ మేధస్సు AI గుర్తింపు దినోత్సవం జరుపుకుంటున్నారు . భౌగోళికంగా కృత్రిమ మేధస్సు రంగంలో మన దేశానికి పెరుగుతున్న పాత్రను చాటుకునేందుకు ఈరోజు జరుపుకుంటారు . బెంగుళూరు , హైదరాబాద్ వంటి సాంకేతిక కేంద్రాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు కృత్రిమ మేధస్సు ఆరోగ్య సంరక్షణ , విద్యా , వ్యవసాయం, పరిపాలన, పారిశ్రామిక రంగాల్లో గొప్ప పరివర్తన తీసుకుని వస్తోంది. జాతీయ వ్యూహం ద్వారా ఆర్థిక పెరుగుదల కోసమే కాక జీవనాలు మెరుగుపరిచేందుకు స మ్మిళిత అవకాశాలు కల్పించేందుకు సమానత్వ సాధనకు మనకు కృత్రిమ మే ధస్సు తోడ్పాటునందిస్తుంది.

**NSD**

---------------------

## REV. IMD - WEATHER

రానున్న రెండు, మూడు రోజుల్లో రాజస్థాన్, మధ్య భారత్ లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. సీనియర్ IMD శాస్త్రవేత్త డాక్టర్ RK జెనామణి ఆకాశవాణితో మాట్లాడుతూ.. జార్ఖండ్, బీహార్, ఒడిశాలోని ఏకాంత ప్రదేశాలలో భారీ

నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. దక్షిణ బీహార్ జార్ఖండ్‌లలో నారింజ రంగు హెచ్చరిక జారీ చేయబడిందని ఆయన తెలిపారు.

**S/B- RK జెనామణి**

తమిళనాడు, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో రేపటి వరకు వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------

## HEALTH MINISTRY - STREET FOOD

సమోసాలు, జిలేబిలు, లడ్డు మొదలైన ఆహార ఉత్పత్తులపై హెచ్చరికలతో కూడిన లేబుల్స్ అంటించాలని తాము ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి వచ్చిన మీడియా కథనాలను మంత్రిత్వ శాఖ తిరస్కరించింది. ఈ కథనాలు తప్పు దోవ పట్టిస్తూ అసత్యమైన , నిరాధారమైన వివరాలను ప్రచారంలో పెట్టాయని అంటూ పనిచేసే ప్రదేశాల్లో మరింత ఆరోగ్యవంతమైన ఆహారాన్ని ఎంచుకునేందుకు సంబంధించిన సూచికను మాత్రం జారీ చేశా మని స్పష్టం చేసింది. వివిధ ఫాస్ట్ ఫుడ్ పదార్థాల వినియోగం వల్ల కొవ్వు , అధిక చక్కెర వంటి దుష్ప్రభావాల గురించి అవగాహన పెంచేందుకు , ఊబకాయం మొదలైన సమస్యల ను నివారించేందుకు చేసే హెచ్చరికను గాని, ఆహార పదార్థాలపై ముఖ్యంగా వీధుల్లో అమ్మే ఆహార పదార్థాలపై వార్నింగ్ లేబుల్స్ అంటించే విషయమై గానీ మంత్రిత్వ శాఖ ఎటువంటి హెచ్చరికలు జారీ చేయలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**NSD**

---------------------

## CRICKET-INDIA VS ENG

క్రికెట్‌లో, ఇంగ్లాండ్‌లోని సౌతాంప్టన్‌లోని రోజ్ బౌల్‌లో ఈరోజు ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల ఒక రోజు సిరీస్‌లో తొలి మ్యాచ్ లో భారత మహిళా జట్టు ఇంగ్లాండ్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రారంభమవుతుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత్, ఇంగ్లాండ్‌లో తొలి అంతర్జాతీయ T20 సిరీస్‌ను 3-2 తేడాతో గెలుచుకుని ఆత్మవిశ్వాసంతో 50 ఓవర్ల ఫార్మాట్‌లోకి అడుగుపెడుతోంది.

**NSD**

**ప్రభంజన్ కుమార్**

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలో ఐఐఎస్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ వై. ప్రభంజన్ కుమార్ ఈ రోజు ఉదయం దీర్ఘకాలిక అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. 2010 సంవత్సరం చివరి వరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ విబాగాలలో క్షేత్ర సమాచార అధికారిగా, హైదరాబాద్ ఆకాశవాణి వార్తా విభాగంలో సంపాదకుడిగా ప్రభంజన్ కుమార్ బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2015 లో ఆయన తెలంగాణ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా నియమితులై ప్రొఫెసర్ గా పదవీ విరమణ చేశారు. ఆయన మృతదేహాన్ని వరంగల్ వైద్య కళాశాలకు అప్పగించారు.

**DESK**

## BADMINTON- JAPAN OPEN

టోక్యోలో జరుగుతున్న జపాన్ ఓపెన్ సూపర్ 750 బాడ్మింటన్ టోర్నమెంట్ లో మన దేశానికి చెందిన పి.వి. సింధు, లక్ష్యసేన్, సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి మొదలైన వారు ఈ రోజు తమ మ్యాచ్ లను ప్రారంభించను న్నారు. పి.వి. సింధు ఈ ఏడాది ఇంతవరకు ఒకసారి కూడా క్వార్టర్ ఫైనల్ కు చేరుకొని కారణంగా ఈ టోర్నమెంట్ లో ఫైనల్ కు చేరుకోవాలని ఆశిస్తున్నారు.

**NSD**

**UIDAI AADHAR UPDATE**

ఏడు సంవత్సరాల కంటే పెద్ద పిల్లల బయోమెట్రిక్ అప్ డేట్ ను త్వరలో పూర్తి చేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ తల్లిదండ్రులు , సంరక్షకులకు సూచించింది. ప్రస్తుతం ఉన్న మార్గదర్శక సూత్రాల ప్రకారం ఐదేళ్ల లోపు పిల్లలకు వేలి ముద్ర కానీ ఐరిస్ స్కాన్ కానీ అవసరం లేదని ఐదేళ్లు దాటిన తర్వాత ఈ వివరాలను అందజేయాలని ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

**SB DP-I 16.07.2025**

**GOVT - ALL PARTY MEETING**

The Government has convened an all-party meeting on Sunday ahead of the Monsoon Session of the Parliament. During the meeting, the government will seek cooperation from all political parties to ensure the smooth functioning of both Houses of Parliament. The Monsoon Session will be held from the 21st of this month to the 21st of next month. During the session, several important legislation are scheduled to be taken up for discussion and passage.

**<><>DIPENDRA/1056 HRS**

**SB DP-I 16.07.2025**

**MISRI - SRILANKA**

A 24-member delegation of young political leaders from 14 political parties of Sri Lanka today called on Foreign Secretary Vikram Misri in New Delhi. During the meeting Foreign Secretary emphasised their valuable role in deepening the India - SriLanka partnership as stakeholders in its future roadmap. In a social media post, Ministry of External Affairs Spokesperson Randhir Jaiswal said, the delegation of young political leaders began their two-week-long programme in India today.

**<><>DIPENDRA/1043 HRS**

**SB DP-I 16.07.2025**

**CDS - OPERATION SINDOOR**

Chief of Defence Staff (CDS) General Anil Chauhan said, during Operation Sindoor, Pakistan had used unarmed drones and loitering munitions, which were neutralised by the Indian Armed Forces. Addressing a Workshop on Unmanned Aerial Vehicle and Counter-UAS indigenisation in New Delhi, General Chauhan said that none of Pakistan's drones inflicted any damage to the Indian military or civil infrastructure. He said, Operation Sindoor has underscored the critical importance of deploying indigenous counter-unmanned aerial systems. General Chauhan said the country must invest and build to safeguard itself, and dependence on foreign technology weakens preparedness.

**(Byte - General Anil Chauhan)**

**<><>DIPENDRA/1033 HRS**

**JAISHANKAR**

External Affairs Minister Dr S Jaishankar has said, the terrorist attack in Pahalgam was deliberately conducted to undermine Jammu & Kashmir's tourism economy and sow a religious divide. Speaking at the SCO Council of Foreign Ministers meeting at Tianjin in China last evening, Dr Jaishankar called for an uncompromising position on the issues of terrorism, separatism and extremism. Recalling the strong condemnation of the April 22 attack by UN Security Council, the Minister emphasised the need to hold perpetrators, organizers, financiers and sponsors of this reprehensible act of terrorism accountable. He also stressed that India would continue to work to bring the perpetrators of the J&K attack to justice.

**TRIPTI MP-II 16.07.2025**

**CRICKET-INDIA VS ENG**

In Cricket, Indian women's team is set to face England in the first ODI of the three-match series starting today at the Rose Bowl in Southampton, England. The match will begin at 5:30 PM IST.

This marks the start of India's preparations for the upcoming ODI World Cup at home later this year. Led by Harmanpreet Kaur, India enter the 50-over format with confidence after sealing their maiden T20I series win in England, clinching the five-match contest 3-2. The team will look to carry that momentum forward and continue their push for more aggressive, high-scoring performances something they've been honing

since their successful Tri-series outing against Sri Lanka and South Africa in May. England will be bolstered by the return of star all-rounder Nat Sciver-Brunt, who missed the latter half of the T20Is due to a groin strain, and world No.1 ODI bowler Sophie Ecclestone, back from a knee injury that sidelined her during the West Indies series. The ODI series continues with the second match scheduled at Lord's in London on July 19, followed by the final ODI in Chester-le-Street on July 22.

**MAYUR/NET/0709**

**TRIPTI MP-I 16.07.2025**

**REV. IMD - WEATHER**

The India Meteorological Department, (IMD), has forecast that heavy to very heavy rainfall will continue over Rajasthan, East and adjoining Central India during the next two to three days. **Speaking exclusively to Akashvani News, Senior IMD Scientist Dr. RK Jenamani said that heavy to very heavy rainfall is likely at isolated places over Jharkhand, Bihar and Odisha. He added that an orange colour warning has been issued in South Bihar and Jharkhand.**

**S/B- RK JENAMANI ( GNR MAIL)**

The weather agency also predicted hot and humid weather conditions in isolated pockets of Tamil Nadu, Coastal Andhra Pradesh, Yanam, and Rayalaseema till tomorrow.

**<><><> VISHNU/0750**